



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 297 శనివారం15-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## జిల్లా స్థాయి అర్చరి జూనియర్స్ సీనియర్స్ సెలక్షన్స్ ఘనంగా
## 'కిన్నెరసాని మోడల్ ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ "లో ప్రారంభం ..

-ముఖ్య అతిథులుగా భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్ అశోక్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు,
-అర్చరి అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్య, మరియు ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి హాజరు





2

## బిహార్‌లాగే బంగాల్‌లోని జంగిల్‌రాజ్ పాలనను తొలగిద్దాం : ప్రధాని మోదీ



బిహార్ ప్రజలు ఎన్డీఏకు ప్రచండ విజయం అందించారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మరోసారి జంగిల్‌రాజ్ రావొద్దని యువత నిర్ణయించుకున్నారని అభిప్రాయపడ్డారు. బీజేపీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ, బిహార్ అసెంబ్లీ విజయం భారత ప్రజాస్వామ్య విజయమని కొనియాడారు. బిహార్‌లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నేతలు, కార్యకర్తల సంబరాలు చేసుకున్నారు."బిహార్ ప్రజలు ఎన్డీఏకు అఖండ విజయం అందించారు. ఎన్డీఏ కార్యకర్తలు బిహార్ ప్రజల సేవకులు. కార్యకర్తల శ్రమతో ప్రజల హృదయాలు గెలుచుకున్నాం. బిహార్ ప్రజలు రికార్డు స్థాయి ఓటింగ్ నమోదు చేశారు. మరోసారి ఎన్డీఏ సర్కారు రావాలని బిహార్ ప్రజలు కోరుతున్నారు. భారీ విజయం అందించాలని బిహార్ ప్రజలను కోరాను. బిహార్ ఘన విజయం అన్ని రికార్డులను తుడిచిపెట్టింది. బిహార్‌లో కట్టా సర్కారు తిరిగి రాదు. భారీ విజయం కట్టబెట్టిన బిహార్ యువత, మహిళలకు ధన్యవాదాలు. లోక్‌నాయక్ జయప్రకాశ్

మిగతా 2లో

## ట్రంప్‌నకు క్షమాపణలు చెప్పిన బీబీసీ- వైట్‌హౌస్‌కు లేఖ



2

## జూబ్లీహిల్స్ గడ్డపై నవీన్ యాదవ్ జయకేతనం



: ఎంతో ఉత్కంఠగా సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. మొదటి నుంచీ ఆధిక్యం ప్రదర్శించిన హస్తం పార్టీ చివరకు జూబ్లీహిల్స్‌ను తన కైవసం చేసుకుంది. ఏ రౌండ్ లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోటీ నెలకొనగా, బీజేపీ డిపాజిట్ కోల్పోయింది. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో ఉత్సాహాన్నిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

న'విన్' ప్రస్థానం : 2009లో రాజకీయంలో అడుగుపెట్టిన నవీన్ యాదవ్ 16 ఏళ్ల నిరీక్షణకు ఇప్పుడు ఫలితం లభించింది. ఎంఐఎంలో ప్రస్థానం ప్రారంభించిన నవీన్ యాదవ్, 2023లో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అప్పటి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాంగ్రెస్ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని కోల్పోకుండా తన శాయశక్తులా కష్టపడి జూబ్లీహిల్స్ ను కాంగ్రెస్ ఖాతాలో వేశారు.

వ్యక్తిగత జీవితం : హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలో 1983లో జన్మించిన నవీన్ యాదవ్ జన్మించారు. అతడి పూర్తి పేరు వల్లాల నవీన్ యాదవ్. అతడి తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్. వృత్తి రీత్యా ఆర్కిటెక్ట్, స్థిరాస్తి వ్యాపారం చేస్తూ ఉంటారు. భార్య వర్ష

మిగతా 2లో

## బిహార్ ఫలితాలు ఆశ్చర్యపరిచాయి- ఈ ఎన్నికల్లో మొదట్నుంచి అన్యాయమే



2

## డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ :



తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయ్యే సందర్భంలో డిసెంబరు 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం అట్టహాసంగా, వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్ సదస్సులో డిసెంబరు 9న తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

నెలాఖరులోగా డాక్యుమెంట్లు సిద్ధం చేయాలి : తెలంగాణ భవిష్యత్తుకు రోడ్‌మ్యాప్ రూపొందిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ ఆధారంగానే భవిష్యత్తులో నిర్ణయాలు ఉంటాయమని పేర్కొన్నారు. పాలసీ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుందన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు ఈ నెలాఖరులోగా డాక్యుమెంట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్‌కు వివిధ దేశాల నుంచి ప్రముఖ ప్రతినిధులను ఆహ్వానించాలని

మిగతా 2లో

## అభివృద్ధికే బిహార్ ప్రజలు పట్టం కట్టారు



: బిహార్‌లో ఎన్‌డీఏ విజయం సాధించిన నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బిహారీలు వేసిన 'ప్రతి ఓటు నమ్మకానికి ప్రతీక' అని ఆయన వ్యాఖ్యానించారు."అభివృద్ధి చెందిన బిహార్‌ను విశ్వసించే ప్రతి బిహారీకి ఈ విజయం దక్కింది. ఆటవిక పాలన, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారికి ఇక రాష్ట్రాన్ని దోచుకునే అవకాశం ఉండదు. ప్రజలు ఇప్పుడు పనితీరు ఆధారంగా మాత్రమే తీర్పు ఇస్తున్నారు. ప్రధాని మోదీ, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఎన్‌డీఏ నేతలు, కార్యకర్తలు అందరికీ నా అభినందనలు. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవిశ్రాంతంగా పనిచేసిన బిహార్ కార్యకర్తలు అందరికీ నా వందనాలు.""బిహార్ తీర్పు మా ప్రభుత్వంపై ఓటర్లకు ఉన్న నమ్మకాన్ని, ముఖ్యంగా మహిళల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. మోదీ నాయకత్వంలో ఎన్‌డీఏ చూపించిన ఆశావాదం, నమ్మకంలో నేను బిహార్ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు హామీ ఇస్తున్నాను. ఎన్‌డీఏ సర్కార్ ఇకపై బిహార్ అభివృద్ధికి మరింత అంకిత భావంతో పనిచేస్తుంది.' అని అమిత్ షా పేర్కొన్నారు.అమిత్ షా ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. "మోదీ ప్రభుత్వ విధానాలపై బిహార్ ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఇది సంకేతం. అంతేకాదు భారతదేశ భద్రత, వనరులతో ఆడుకున్న చొరబాటుదారులకు, వారి సానుభూతిపరులకు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులను

మిగతా 2లో

# జిల్లా స్థాయి అర్చరి జూనియర్స్ సీనియర్స్ సెలక్షన్స్ ఘనంగా

## ‘కిన్నెరసాని మోడల్ ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ “లో ప్రారంభం ..



**ముఖ్య అతిథులుగా భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్ అశోక్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, అర్చరి అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్య, మరియు ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి హాజరు**

**తొలి సమయం భద్రాద్రికొత్తగూడెం నవంబర్ 14:** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జిల్లా స్థాయి ఆర్చరి జూనియర్స్ సీనియర్స్, సెలక్షన్స్ కిన్నెరసాని మోడల్ ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ నందు ఘనంగా ప్రారంభించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగాజిల్లా స్థాయి గిరిజన ఆర్చరీ సెలెక్షన్ ను డిప్యూటీ డైరెక్టర్ టి డబ్ల్యూ అశోక్ ప్రారంభించి మాట్లాడుతూ.. మన్యంలో మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన విద్యార్థుల కోసం జిల్లాలో బాలురకు బాలికలకు స్పోర్ట్స్ స్కూల్స్ ఉన్నవి. అందులో విలువిద్యలో రాణించుటకు మంచి శిక్షణ ఇస్తున్నారని అన్నారు.

జిల్లాలోని గిరిజన విద్యార్థులకు విలువిద్యలో రాణించుటకు కృషి చేయాలని ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్యను కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో చంద్రమోహన్ ఏఎస్ఓ వెంకట్ నారాయణ, హెచ్ ఎం బి శంకర్ నాగేశ్వరరావు రాంబాబు పిడి బాలసుబ్రమణ్యం, అంజయ్య ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ గడ్డపై నవీన్ యాదవ్ జయకేతనం

యాదవ్, కుమారుడు అన్ష్ యాదవ్.

నవీన్ యాదవ్ ప్రొఫైల్ :
పేరు : వల్లాల నవీన్‌యాదవ్
తండ్రి పేరు : వి.చిన్నశ్రీశైలంయాదవ్
పుట్టిన తేదీ : 17-11-1983 (42 సంవత్సరాలు)
భార్య : వర్షయాదవ్
కుమారుడు : అన్ష్‌యాదవ్
విద్యార్హతలు : బీ.ఆర్క్ (ఆర్కిటెక్చర్)
వృత్తి : ఆర్కిటెక్ట్, స్థిరాస్తి వ్యాపారం
స్వస్థలం : యూసుఫ్‌గూడ, హైదరాబాద్

నవీన్‌యాదవ్ సామాజిక కార్యక్రమాల్లోనూ ముందున్నాడు. నవ యువ ఫౌండేషన్‌ను స్థాపించి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రాజకీయ ప్రస్తానం :
2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి టీడీపీ అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే అక్కడ 41,656 ఓట్లు(25.19 శాతం) సాధించి రెండో స్థానంలో నిలిచారు. తరువాత ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేసి ఓటమి చెందారు. మళ్లీ 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పుడు ఆయన 18,817 ఓట్లు సాధించారు.

2023లో కాంగ్రెస్‌లో చేరిక : 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో తన పట్టును నిలుపుకుంటూ సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులను చేయించారు. ఇప్పుడు మళ్లీ అక్కడి సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఉపఎన్నిక ఖాయమైంది. ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ అధిష్ఠానం అగ్రవర్ణాలకు టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నా కూడా కాంగ్రెస్ పార్టీ వారందరినీ కాదని యాదవ సామాజిక వర్గానికి చెందిన యువ బీసీ నేత నవీన్ యాదవ్‌కు టికెట్ ఇచ్చింది. అధిష్ఠానం నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అక్కడ కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు.ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థికి 98,988 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు వచ్చాయి.

జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్ర : ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి స్పష్టమైన ఆధిక్యాన్ని కనబర్చారు. ఏ రౌండ్‌లోనూ బీఆర్ఎస్ కు ఆధిక్యం దక్కలేదు. అధికారంలోకి వచ్చాక రెండు ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలిచింది. 2024 జూన్‌లో జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతైంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజారిటీని కాంగ్రెస్ పార్టీ సాధించింది.%రిగ్గింగ్ రోజులు ఎప్పుడో పోయాయి : తనని నమ్మి ఓటు వేసిన అందరికీ నవీన్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎన్నో దుష్ప్రచారాలు చేశారని అన్నారు. ప్రజలు వారి ఓటుతో వాటిని తిప్పికొట్టారని కొనియాడారు. నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమీ లేకనే ప్రచారంలో చెప్పుకోలేదని అన్నారు. కేవలం తన గురించి దుష్ప్రచారం చేసి గెలవాలని బీఆర్ఎస్ చూసిందని ఆరోపించారు.

“సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు. నాపై ఎన్నో దుష్ప్రచారాలు చేశారు.నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తాను. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమీ లేకనే ప్రచారంలో చెప్పుకోలేదు. బెదిరిస్తే ప్రజలు ఓటు వేసే రోజులు ఎప్పుడో పోయాయి. ఎన్నికల్లో రిగ్గింగ్ రోజులు ఎప్పుడో పోయాయి. నియోజకవర్గంలో ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తా.”- నవీన్ యాదవ్, కాంగ్రెస్ అభ్యర్థి

జూబ్లీహిల్స్‌లో ఎగిరిన కాంగ్రెస్ జెండా - మెజార్టీ ఎంతంటే?

%58 మంది అభ్యర్థులు పోటీ : కౌంటింగ్ అంతా ఏకపక్షంగా సాగింది. ముందుగా 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 101 ఓట్లు పోల్ అవ్వగా, అందులో 96 ఓట్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయి. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 43, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 25, బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి 20 ఓట్లు లభించాయి. 58 మంది అభ్యర్థులు పోటీ పడిన జూబ్లీహిల్స్ ఉప పోరులో పోలైన ఓట్లలో నోటా నాలుగో స్థానంలో నిలిచింది.

రౌండ్లవారీగా ఫలితాల వివరాలు : -

మొదటి రౌండ్ : తొలి రౌండ్ ఓట్ల లెక్కింపులో నవీన్ యాదవ్ 8,911 ఓట్లు సాధిస్తే, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 8,864 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 2,167 ఓట్లు వచ్చాయి. మొత్తంగా తొలి రౌండ్ ముగిసేసరికి కాంగ్రెస్ అభ్యర్థికి 47 ఓట్ల ఆధిక్యం లభించింది.

# డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్

అధికారులకు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మూసీ నది పునరుజ్జీవం పూర్తయితే : తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇది దేశంలోనే అత్యంత ఆధునిక నగరంగా రూపుదిద్దుకుంటోందని, మూసీ నది పునరుజ్జీవం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయ్, సియోల్‌లలోని రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్‌లోనూ నైట్ ఎకానమీ కొత్త పుంతలు తొక్కుతుందని వెల్లడించారు. డ్రైపోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్‌ల మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలకమైన ప్రాజెక్టులను కూడా చేపడుతున్నట్లు తెలిపారు.హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు : చైనా౦1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ రాష్ట్రమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి అంతర్జాతీయ వర్సిటీలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అభిప్రాయపడ్డారు.ప్రధానమైన రోడ్లకు దిగ్గజ ఐటీ కంపెనీల పేర్లు : భారతదేశంలో రహదారులకు ఎక్కువగా నేతల పేర్లుంటాయని, కానీ హైదరాబాద్‌లో ఆ సంప్రదాయాన్ని మార్చాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ కంపెనీల పేర్లు పెడతామని, తెలంగాణను 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. దాన్ని సాధించడానికి గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామని పిలుపునిచ్చారు. అమెరికా-ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సు ప్రారంభంలో ఆయన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం హైదరాబాద్ నగర ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం క్రమంగా పెరుగుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో హస్తం పార్టీకి సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి ఈ తీర్పును ఇచ్చారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలి : 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 39శాతం ఓట్లు వచ్చాయన్న సీఎం రేవంత్ రెడ్డి, 6 నెలల తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగిందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారని ఆయన వివరించారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న సర్కారును ప్రజలు ఆశీర్వదించారని హర్షం వ్యక్తం చేశారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ పార్టీ కర్తవ్యమన్నారని రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నగరం నుంచే వస్తోందని ఆయన వెల్లడించారు. దీనికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. తీరుమారకుంటే అలాంటి ఫలితాలు వస్తాయి : హైదరాబాద్ నగరాన్ని సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారని ఆరోపించారు.

# బిహార్‌లాగే బంగాల్‌లోని జంగిల్‌రాజ్ పాలనను తొలగిద్దాం : ప్రధాని మోదీ

నారాయణ్, కర్పూరి ఠాకూర్‌కు నివాళి అర్పిస్తున్నా. మరోసారి జంగిల్‌రాజ్ రావొద్దని యువత నిర్ణయించుకున్నారు. బిహార్ అసెంబ్లీ విజయం భారత ప్రజాస్వామ్య విజయం.”

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ సాధించిన భారీ విజయం సాధించిన నేపథ్యంలో ప్రధాని మోదీ శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది సుపరిపాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయ స్ఫూర్తికి లభించిన విజయమని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఎల్‌జేపీ (రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాసవాన్, హెచ్ఏఎం నేత జితన్ రామ్ మాంఝీ, ఆర్ఎల్ఎం అధినేత ఉపేంద్ర కుశ్వాహాలకు మోదీ అభినందనలు తెలిపారు.‘2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏకు చారిత్రాత్మకమైన, అపూర్వమైన విజయాన్ని అందించిన నా బిహార్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ కృతజ్ఞతలు’ అని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఈ అఖండ ప్రజాతీర్పు ప్రజలకు సేవ చేయడానికి, బిహార్ కోసం సరికొత్త సంకల్పంతో పనిచేయడానికి ఎన్‌డీఏను మరింత శక్తిమంతం చేస్తుందని ఆయన అన్నారు.

‘ఎన్‌డీఏ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కృషి చేసింది. మా ట్రాక్ రికార్డును, రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే మా దృష్టిని చూసిన ప్రజలు, మాకు భారీ మెజారిటీ ఇచ్చారు’ అని ప్రధాని మోదీ అన్నారు. ‘ప్రతి ఎన్‌డీఏ కార్యకర్తకు నా ధన్యవాదాలు. వారు అవిశ్రాంతంగా శ్రమించి, అధికార కూటమి అభివృద్ధి జెండాను ప్రజల్లోకి తీసుకెళ్లారు. వారిని నా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను’ అని మోదీ పేర్కొన్నారు. “రానున్న రోజుల్లో మేము బిహార్ అభివృద్ధి కోసం మరింత చురుకుగా పనిచేస్తాం. ఇక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపును ఇస్తాం. ఇక్కడి యువతకు, మహిళలకు సుసంపన్న జీవితానికి తగిన అవకాశాలు లభించేలా చేస్తాం” అని మోదీ తెలిపారు.

మరోవైపు బిహార్‌లో ఎన్‌డీఏ విజయం సాధించిన నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బిహారీలు వేసిన ‘ప్రతి ఓటు నమ్మకానికి ప్రతీక’ అని ఆయన వ్యాఖ్యానించారు. “అభివృద్ధి చెందిన బిహార్‌ను విశ్వసించే ప్రతి బిహారీకి ఈ విజయం దక్కింది. ఆటవిక పాలన, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారికి ఇక రాష్ట్రాన్ని దోచుకునే అవకాశం ఉండదు. ప్రజలు ఇప్పుడు పనితీరు ఆధారంగా మాత్రమే తీర్పు ఇస్తున్నారు. ప్రధాని మోదీ, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఎన్‌డీఏ నేతలు, కార్యకర్తలు అందరికీ నా అభినందనలు. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవిశ్రాంతంగా పనిచేసిన బిహార్ కార్యకర్తలు అందరికీ నా వందనాలు” అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ‘బిహార్ తీర్పు మా ప్రభుత్వంపై ఓటర్లకు ఉన్న నమ్మకాన్ని, ముఖ్యంగా మహిళల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.

# అభివృద్ధికే బిహార్ ప్రజలు పట్టం కట్టారు

రక్షిస్తున్న వారికి (రాహుల్ గాంధీ) ప్రజలు తగిన సమాధానం ఇచ్చారు” అని అమిత్ షా పేర్కొన్నారు.“బిహార్‌లో ఎన్‌డీఏకు పట్టం కట్టడం ద్వారా, ఓటర్ జాబితాను ప్రక్షాళన చేయాలని బిహార్ ప్రజలు దేశానికి తెలియజేశారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా చేసిన రాజకీయాలకు చోటు లేదని ఈ విధంగా స్పష్టం చేశారు. అందుకే రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ఈ రోజు బిహార్‌లో తుది దశకు చేరుకుంది” అని అమిత్ షా ఎద్దేవా చేశారు.

‘డబుల్ ఇంజిన్’ ప్రభుత్వానికి విశ్వాస ముద్ర

బిహార్‌లో ఎన్‌డీఏ కూటమి చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ, నీతీశ్ కుమార్ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమ విధానాలకు ఇది ఆమోద ముద్ర అని పేర్కొన్నారు.

“బిహార్ ప్రజలు ఎన్‌డీఏకు అద్భుతమైన మెజారిటీతో విజయాన్ని అందించారు. మహాగఠ్‌బంధన్ జంగిల్ రాజ్‌ను, అవినీతిని పూర్తిగా తిరస్కరించారు. సుపరిపాలన, స్థిరత్వం, అభివృద్ధికే ప్రజలు మొగ్గుచూపారనడానికి ఇది రుజువు. బిహార్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేసంగా మార్చాలనే సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఈ అపూర్వమైన తీర్పు ఒక దృఢమైన రూపాన్ని ఇస్తుంది” అని ఎక్స్ వేదికగా జేపీ నడ్డా అన్నారు.

# బిహార్ ఫలితాలు ఆశ్చర్యపరిచాయి- ఈ ఎన్నికల్లో మొదట్నుంచీ అన్యాయమే: రాహుల్ గాంధీ

: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురిచేశాయన్నారు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన రాహుల్, ఈ ఎన్నికలు మొదటినుంచి న్యాయంగా జరగలేదని ఆరోపించారు. మహాగఠ్‌బంధన్‌పై విశ్వాసంతో ఓట్లు వేసిన లక్షలాది మంది బిహార్ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే ఈ పోరాటమని తెలిపారు. కాంగ్రెస్, ఇండి కూటమి ఈ ఫలితాలను లోతుగా సమీక్షించి, ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ ప్రయత్నాలను మరింత సమర్థంగా కొనసాగిస్తాయని వెల్లడించారు.

బిహార్ ఎన్నికల ఫలితాలు ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఈసీ కలిపి చేసిన ఓట్ చోరీని ప్రతిబింబిస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, బిహార్ ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తామన్నారు. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. బిహార్ ఎన్నికల ఫలితాలను నిశితంగా అధ్యయనం చేసి పూర్తిగా అర్థం చేసుకున్నాక వివరంగా మాట్లాడుతామని అన్నారు. మహాగఠ్‌బంధన్‌కు ఓటు వేసిన బిహార్ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపిన ఆయన, నిరాశకు గురి కావద్దని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు మన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని చెప్పారు.బిహార్ ఎన్నికల్లో విపక్ష కూటమి 35 స్థానాలకే పరిమితమైంది. జంగిల్ రాజ్ నాటి చీకటి రోజులను గుర్తుచేసుకున్న ప్రజలు %=జీణ% నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ కూటమిని నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. ఆ పార్టీ 143 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ 30 స్థానాలు కూడా గెలుచుకోలేగా చతికిలపడింది. మహాగఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి, %=జీణ% ముఖ్యనేత, లాలూప్రసాద్ యాదవ్ కుమారుడు తేజస్వీ యాదవ్ రాఘోపూర్‌లో 14వేలకు పైగా మెజారిటీతో గెలుపొందారు. ఆ నియోజకవర్గంలో ఆయనకు ఇది వరసగా మూడో విజయం. కాంగ్రెస్ 61 స్థానాల్లో పోటీ పడగా ఐదు స్థానాల గెలిచి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. విపక్ష కూటమిలోని వామపక్ష పార్టీలను ప్రజలు ఆదరించలేదు. లాలూ మరో కుమారుడు, జేజేడీ అభ్యర్థి తేజ్ ప్రతాప్ యాదవ్ మహువాలో వెనుకబడ్డారు. ఎంఐఎం పార్టీ ఐదు స్థానాల్లో గెలుపొందింది.

ఇక అధికార %చీణూా% కూటమి అఖండ మెజార్టీతో గెలుపొందింది. 243 అసెంబ్లీ స్థానాల్లో సాధారణ మెజారిటీ 122 కాగా 203 స్థానాల్లో విజయదుందుభి మోగించింది. బీజేపీ, జేడీయూ, ఎల్జేపీ-రామ్‌విలాస్ పాసవాన్, హిందూస్తానీ ఆవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్‌మోర్చా పార్టీలు ఎన్డీఏ కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేశాయి. బీజేపీ, జేడీయూ చెరో 101 స్థానాల్లో పోటీ చేయగా కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని ఎల్జేపీ-రామ్‌విలాస్ పార్టీ 29 చోట్ల బరిలో నిలిచింది. హిందూస్తానీ ఆవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్‌మోర్చాలు చెరో ఆరు స్థానాల్లో పోటీ చేశాయి. బీజేపీ 90, జేడీయూ 80, ఎల్జేపీ-రామ్‌విలాస్ పార్టీ, 17 స్థానాల్లో గెలుపొందాయి. హిందూస్తానీ ఆవామ్ మోర్చా 5, రాష్ట్రీయ లోక్‌మోర్చా 4 చోట్ల విజయం సాధించాయి.

# ట్రంప్‌నకు క్షమాపణలు చెప్పిన బీబీసీ- వైట్ హౌస్‌కు లేఖ

: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చినందుకు గాను బీబీసీ గురువారం ట్రంప్‌నకు క్షమాపణలు చెప్పింది. ట్రంప్ మద్దతుదారులు యూఎస్ క్యాపిటల్‌ను ముట్టడించే ముందు చేసిన ప్రసంగాన్ని సవరించినందుకు తాము, కార్పొరేషన్ చింతిస్తున్నట్లు ఛైర్మన్ సమీర్ షా వైట్ హౌస్‌కు వ్యక్తిగత లేఖ పంపారు. ఈ మేరకు బీబీసీ పేర్కొంది. దాదాపు గంట వ్యవధిలో వచ్చిన ఆయన ప్రసంగంలోని భాగాలను కలిపిన డాక్యుమెంటరీని తిరిగి ప్రసారం చేసే ప్రణాళికలు లేవని పేర్కొంది.

పొరపాటుకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేసిన అధికారులు!

అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చడంతో బీబీసీ ఇటీవల చిక్కుల్లో పడింది. దీంతో ఆ పొరపాటుకు బాధ్యత వహిస్తూ సోమవారం ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా రాజీనామా చేశారు. ఛైర్మన్ సబీర్ షా క్షమాపణలు చెప్పారు. ‘జడ్జిమెంటల్ ఎర్రర్’ అని అంగీకరించారు. ఉన్నతాధికారుల రాజీనామాను ట్రంప్ స్వాగతించారు. ప్రసంగాన్ని మార్చడం ద్వారా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేసేందుకు బీబీసీ కుట్ర పన్నిందని ఆరోపించారు.

ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు బిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించాలని డిమాండ్

ఈ నేపథ్యంలో తన ప్రసంగాన్ని మార్చినందుకుగాను పరిహారంగా బిలియన్ డాలర్లు చెల్లించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బీబీసీకి లేఖ రాశారు. సవరణ చేసిన డాక్యుమెంటరీని పూర్తిగా ఉపసంహరించుకోవాలని ట్రంప్ లాయర్ అలెజాండ్రో బ్రిటో బీబీసీకి రాసిన లేఖలో తెలిపారు. ఈ వార్తలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వైరల్‌గా మారాయన్నారు. తప్పుడు ప్రచారాలు చేసి ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు బిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందుకు శుక్రవారం వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. ట్రంప్ న్యాయ బృందం నుంచి వచ్చిన లేఖను సమీక్షిస్తున్నట్లు బీబీసీ పేర్కొంది. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలను మార్చినందుకు ఇప్పటికే బహిరంగంగా క్షమాపణలు చెప్పింది.

అసలేం జరిగింది?

2021 జనవరి 6వ తేదీన వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై తన మద్దతుదారులు దాడులు చేసిన సందర్భంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుమారు గంటపాటు ప్రసంగించారు. దీన్ని తన పనోరమ డాక్యుమెంటరీలో బీబీసీ తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేసింది. అందులో ఒక భాగంలో ‘క్యాపిటల్ హిల్‌కు వెళ్తున్నాం. మీతోపాటు నేనూ అక్కడికి వస్తున్నా. మనం పోరాడదాం. ఘోరంగా పోరాడదాం’ అన్నట్లుగా ఉంది. కానీ కత్తిరించిన భాగంలో శాంతియుతంగా ఆందోళనకారులు పోరాడాలని చెప్పినట్లుగా ఉంది. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అటు ట్రంప్ రాజకీయంగా ఒత్తిడి తెచ్చారు. దీంతో ప్రభుత్వ నిధులతో నడిచే బీబీసీకి ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా రాజీనామా చేయాల్సి వచ్చింది.

## పెబ్బేర్ మోడల్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు







తొలి సమయం పెబ్బేరు నవంబర్ 14 తెలంగాణ మోడల్ స్కూల్ పెబ్బేరు లో జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్మాట్లాడుతూదార్శనికుడిగాసంస్కరణలపితామహుడిగా నెహ్రూ దేశానికి ఎన్నో సేవలు చేశాడని పేర్కొన్నారు. నెహ్రూ కు పిల్లలు అంటే ఇష్టమని అందుకే అతని జన్మదినోత్సవాన్ని బాల దినోత్సవం జరుపుకుంటారని చెప్పారు. జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీల్లో ద్వితీయ స్థానం పొందిన జట్టు సభ్యుడైన ఆయానుద్దీన్ ను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. పాఠశాల పీడి కమలాకర్ ను కూడా ఈ సందర్భంగా సన్మానించారు . జూనియర్ సీనియర్ లెవెల్ లో ఉపన్యాస వ్యాసరచనపోటీల్లోగెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు విజయలక్ష్మి సుమిత్ర అంజనీ దేవి మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం



తొలి సమయం పెబ్బేరు నవంబర్ 14 పెబ్బేరు మండలంలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో బాలలదినోత్సవంపురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగిందిఈయొక్కకార్యక్రమంలో 77 మంది విద్యార్థిని విద్యార్థులుఉపాధ్యాయులుగా విద్యాశాఖలో వివిధ హోదాల్లో విద్యార్థులు బాధ్యతలు స్వీకరించి వారి విధులను నిర్వహించడం జరిగింది పాఠశాలప్రధానఉపాధ్యాయులు గా రక్షిత టెన్త్ క్లాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా శాన్వి టెన్త్ క్లాస్ హోం శాఖ మంత్రిగా వైష్ణవి విద్యాశాఖ మంత్రిగా శివాని డిస్టిక్ కలెక్టర్ గా మహదేవ్ మరియు జాయింట్ కలెక్టర్ గా గౌతమ్ గౌడ్ జిల్లా విద్యాధికారిగా జస్వంత్ మండల విద్యాధికారిగా తేజస్విని మిగతా విద్యార్థులు అంతా వివిధ సబ్జెక్టులను చాలా నైపుణ్యంతో అర్థవంతంగా విద్యార్థులకు బోధించి వారి యొక్క ప్రతిభను కనబరిచారు ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ విభాగంలో టీచింగ్లో బెస్ట్ టీచర్ గా శ్రీ ప్రణవి సిక్స్త్ క్లాస్ మరియు ఉషారాణి నైన్త్ క్లాస్ జూనియర్ విభాగంలో సాయి మని థర్డ్ క్లాస్ మరియు జయంత్ ఫిఫ్త్ క్లాస్ బహుమతులు పొందడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ గౌడ్ మరియు కరస్పాండెంట్ ఎం రాఘవేందర్ గౌడ్ ఉపాధ్యాయులు రవి హరీష్ ప్రసాద్ రామకృష్ణ ఫారుక్ మాసూమ్ వెంకటేష్ గౌడ్ అనిల్ మానస ప్రవళిక మహాలక్ష్మి శశికళ పద్మ అనూష జ్యోతి సురేఖ నాహిత్ సరస్వతితదితరఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

### విజ్ఞాన్ హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.





తొలి సమయం.ఇనుగుర్తి,నవంబర్ 14:ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఈ దేశానికి బలమైన పునాది అని,నేటి బాలలే రేపటి పౌరులు అని పిల్లలను మంచి క్రమశిక్షణతో పెంచి పోషించి వారికి మంచి భవిష్యత్తును అందించే బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. జవహర్ లాల్ నెహ్రూను ముద్దుగా చాచా అని పిలుస్తారు అని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. ఈ వేడుకల్లో నర్సరీ విద్యార్థులు ఫ్రూట్స్ డే సెలెబ్రేషన్స్ చేశారు వివిధ రకాల పండ్ల యొక్క మోడల్స్ ను ప్రదర్శించిన తీరును అందరిని ఆకట్టుకోవడం జరిగింది. తధనంతరం విద్యార్థుల ఉపన్యాసాలు, నృత్యాలతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెనగ%శీ%డ్ల చంద్రమోహన్, కుంచాల నిర్మల, మద్దెల నీరజ, తోట అనిత, బోళ్ల సుజాత, పింగిలి రమాదేవి, కారంపూరి అనూష విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడదాం

**1400 సంవత్సరాల క్రితమే మత్తును నిషేధించిన ప్రవక్త మహమ్మద్ (స.అ.సం)**

**పిల్లలపై తల్లితండ్రుల పర్యవేక్షణ అవసరం**

**డ్రగ్స్ వాడటం ఖురాన్ ఆజ్ఞకు వ్యతిరేకం**

**జామియా మస్జిద్ ఇమామ్ ముఫ్తీ యాకూబ్**



తొలిసమయం, కొత్తగూడెం, నవంబర్ 14 : డ్రగ్స్ కు బానిసవ్వడం వల్ల సమాజం చెడిపోడమే కాక కుటుంబాలు రోడ్డున పడతాయని, సంబంధాలు తెగిపోయి ఆర్థిక స్థితి నశిస్తుందనీ అందుకే జీవితాన్ని నాశనం వైపు నెట్టే మత్తును పదార్థాల నుండి యువత దూరంగా ఉండాలని జామియా మస్జిద్ ఇమామ్ మౌలానా ముఫ్తీ యాకూబ్ పిలుపునిచ్చారు. పవిత్ర శుక్రవారం నాడు జామియా మస్జిద్ నందు జరిపిన ప్రసంగంలో ముఫ్తీ యాకూబ్ మాట్లాడుతూ డ్రగ్స్ పై యుద్ధంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని మనం నివసించే సమాజంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. డ్రగ్స్ పై జిల్లా పోలీసులు చేస్తున్న కృషిని ఆయన ఒక సందర్భంలో కొనియాడారు. ఇస్లాం జీవితం, ఆరోగ్యం, బుద్ధి, ఆచరణలకు అత్యున్నత ప్రాముఖ్యత ఇస్తుంది. ఈ విలువలను రక్షించడానికి దివ్య ఖురాన్ మత్తును పూర్తిగా నిషేధించిందనీ, డ్రగ్స్ కూడా మత్తును కలిగించే పదార్థాలే కావడంతో, ఇవి ఖురాన్ నిషేధానికి పూర్తిగా లోబడి ఉంటాయనీ ఆయన స్పష్టం చేశారు.

**ఇస్లాంలో మత్తు పదార్థాలు నిషేధం**

చిట్టచివరి ప్రవక్త మహమ్మద్ సల్లేల్లాహు అలైహి వసల్లం వారు 1400 సంవత్సరాల క్రితమే మత్తు పదార్థాలను (మద్యం, డ్రగ్స్, జూదం, మొదలైనవి) ఖచ్చితంగా నిషేధించారని" " మీ చేతులతో మీరే మీ జీవితాలను నాశనం వైపు నెట్టుకోవద్దు.... దివ్య ఖురాన్ ఆ.నెం (195)" అంటే కుంభకోణాలు, పాపం, మద్యం,స్వార్థం, దుర్వినియోగం, తప్పు పనులు చేయడం ద్వారా మీ జీవితాన్ని, సమాజాన్ని నాశనం చేసుకోవద్దు అని దివ్య ఖురాన్ బోధనలు స్పష్టంగా ఉన్నాయన్నారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్.సి.బి) డేటా ప్రకారం సుమారు 10 కోట్ల మంది డ్రక్స్ కు బానిసలు మాదకద్రవ్యాలకు బానిసలయ్యే వారి సంఖ్య బాగా పెరిగింది. ప్రస్తుతం దేశంలో దాదాపు10 కోట్ల మంది వివిధ రకాల మాదకద్రవ్యాలకు బానిసలయ్యారు" అని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్.సీ.బీ) డేటాను ఉటంకిస్తూ ఆయన అన్నారు. డ్రగ్స్ కు బానిసైనా వ్యక్తి చేతిలో ఫోన్ లేకపోయినా ఫోన్ ఉన్నట్లు ఊహించుకోవడం, కిటికీలను ద్వారాలని భావించడం, లేని మనుషులను ఉన్నట్లుగా ఊహించుకోవడం, చిన్న విషయాలకు చిరాకు, కోపం తెచ్చుకుంటారను, వేళకు తినరనీ,ఒక్కోసారి అతిగా తింటారు. వ్యక్తిగత శుభ్రత ఉండదు. చదువు, పనితీరులో వెనకబడుతుంటారు. ఏకాగ్రతను కోల్పోతారు. పరధ్యానంలో ఉంటారు. విపరీతమైన దూకుడు ప్రదర్శిస్తారు. నలుగురిలో కలిసేందుకు ఇష్టపడరు. తల్లిదండ్రుల కళ్లల్లోకి సూటిగా చూడలేక పోతారు. ఇలాంటి లక్షణాలుంటే డ్రగ్స్ తీసుకుంటున్నారని అనుమానించొచ్చునని పేర్కొన్నారు.

**డ్రగ్స్ పై యుద్ధంలో తల్లి తండ్రులదే కీలక పాత్ర**

డ్రగ్స్ పై యుద్ధంలో తల్లిదండ్రులదే కీలక పాత్ర అని ముఫ్తీ యాకూబ్ అన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు డేగలా ఒక కన్నేసి వారి ప్రవర్తనను కనిపెట్టాలని, పిల్లలు ఎక్కడికి, ఎవరితో వెళు_న్నారు తిరిగి ఇంటికెప్పుడొస్తున్నారు..? ఎవరితో మాట్లాడుతున్నారు? ఏం తింటున్నారు? ఏం తాగుతున్నారు? ఎలాంటివారితో స్నేహం చేస్తున్నారు? చదువు వల్ల ఒత్తిడి పెరుగుతుందా? వంటి అంశాలను తల్లిదండ్రులు సమయం వెచ్చించి తెలుసుకోవాలి. లేదంటే పిల్లలు చేయిదాటిపోవడమే కాదు అసాంఘీక శక్తులుగా మారే ప్రమాదం ఉందనీ , డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలనీ , అసాంఘిక శక్తులను గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

# పక్కా ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోళ్ల కేంద్రాలు నిర్వహించాలి

**ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా ధాన్యం కేంద్రాలను, వసతి గృహాలను పరిశీలించాలి,**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 14:**ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోల్ల కేంద్రాలు నిర్వహించాలనీ, ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా ధాన్యం కేంద్రాలను, వసతి గృహాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా స్థాయి, ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, వ్యవసాయ, సహకార, అన్ని విభాగాల అధికారులు,ఎంపీడీవోలు లతో జిల్లా ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాల నిర్వహణ, అన్ని సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటికె ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ సజావుగా ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, డిఆర్డిఏ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించినా సందర్భంలో కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని మండలాలలో పర్యటించినప్పుడు ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాలు, అన్ని సంక్షేమ వసతి గృహాల పర్యటన, పరిశీలన తప్పకుండా చెయ్యాలని, వసతి గృహాల లో ప్రస్తుత శీతాకాల నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యాసంస్థలలో పిల్లల యొక్క మానసిక స్థితిగతులపై దృష్టి పెట్టాలని వారికి అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ ఇప్పించాలని, విద్య క్రీడలు తదితర అంశాలలో ప్రావీణ్యం కల్పించే విధంగా విద్యాబోధనలు అందించాలని సూచించారు, హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఉద్యోగి వారి పరిధిలో షెడ్యూలు ప్రకారం క్రమం తప్పకుండా విధిగా కేటాయించిన విధులను నిర్వర్తించాలన్నారు.ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, సంబంధిత సిబ్బంది ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వసతి గృహాల పరిశీలన చేయాలని ఆదేశించారు.పూర్తి స్థాయిలో పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోల కేంద్రాల విజయవంతం చేయుటకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, తొర్రూరు మండలం వెలికట్టే, అమ్మాపురం లలో ఏర్పాటుచేసిన కేంద్రాలను పరిశీలించారు, వెలికట్టులో మాయిశ్చర్ వచ్చి మిల్లులకు తరలించే ధాన్యాన్ని స్వయంగా పరిశీలించారు,ఈ క్రింది విధంగా జిల్లా స్థాయి అధికారులు ధాన్యం కొనుగోల కేంద్రాలను తనిఖీ చేస్తున్న వివరాలు...







దోర్నకల్ మండల కేంద్రంలో కేజీబీవీ నీ పరిశీలిస్తున్న స్థానిక తహసిల్దార్ రాఘవరెడ్డి.





### జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా దాట్ల ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు




తొలి సమయం దంతాలపల్లి నవంబర్ 14దంతాలపల్లి మండలంలోని దాట్ల ప్రాథమిక పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.కె పాషా మాట్లాడుతూ విద్యార్థులకు నెహ్రూ జీవిత చరిత్ర వివరించడం జరిగింది, నెహ్రూ కి పిల్లలు అంటే ఎంతో ఇష్టమని అందుకే చాచా నెహ్రూ అనే పిలుస్తారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఉపాధ్యాయులు చింతల సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు నెహ్రూ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మంచి అలవాట్లు పెంపొందించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు నృత్య ప్రదర్శన పోటీలు, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు , పాటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని బాలల దినోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ అనిత, కవిత ,అపర్ణ రామచందర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపు సంబరాలు..



తొలి సమయం పెద్దవంగర నవంబర్ 14జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రంగు మురళి, బానోత్ గోపాల్ నాయక్, బానోత్ సీతారాం నాయక్, అనపురం శ్రీనివాస్, ఆవుల మహేష్, బోనగిరి లింగమూర్తి, ఏదునూరి రాములు, జగ్గు నాయక్, అంజయ్య, వినోద్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు



తొలి సమయం తొర్రూరు నవంబర్ 14 ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో బాణ సంచకాలు కాల్చి మిఠాయిలు పంచుకుని ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల కుమార్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఫలితం ప్రజల తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు..జూబ్లీహిల్స్ ప్రజలు ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టారని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,నాయకులు చెవిటి సధాకర్, మోత్కూరి రవీంద్ర చారి, యూత్ జిల్లా నాయకులు అభిరాం నాయక్,గూడెల్లి రామచంద్రయ్య,మోకాటి వెంకన్న, వెంకట్ రెడ్డి, దేవేందర్ రాజు, నల్లపు రాజు, వెలుగు మహేశ్వరి, రాణి, అజ్మీర రమేష్, ఎనగందుల శ్రీనివాస్,యనమల శ్రీనివాస్,వల్లపు యాకయ్య, హపావత్ సురేష్,అనిత, జాటోత్ నరేష్, రాములమ్మ, యశోద,బోలగాని శ్రీనివాస్,శోభ, మేఘ్య నాయక్,బుచ్చి రాములు పరుశురాములు, పాషా, వెంకటయ్య,కుంభ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం. ఇల్లందులో సంబరాలు




తొలి సమయం, ఇల్లందునవంబర్, 14.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా, ఇల్లందులోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆనందోత్సాహాలతో సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య .హాజరై విజయానందాన్ని కార్యకర్తలతో పంచుకున్నారు. విజయవార్త అందిన వెంటనే పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్యాంప్ కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే కోరం కనకయ్య కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ ఆఫీస్ ముందు పటాకులు పేల్చి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. నాయకత్వం సమిష్టిగా పనిచేయడం, ప్రజల ఆశీర్వాదం, అభ్యర్థి నవీన్ యాదవ్ కు ప్రజాదరణ%–% ఇవన్నీ కలిసి కాంగ్రెస్‌కు ఈ విజయాన్ని అందించాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు.

# దేశ అభ్యుదయానికి సమాజ వికాసానికి గ్రంథాలయాలే మూల స్తంభాలు

### :అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టొప్పో




**తొలి సమయం మహబూబాబాద్, నవంబర్.14**
శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో ముఖ్య అతిథిగా పాల్గొని , గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్, ఎస్.ఆర్. రంగనాథన్, చాచా నెహ్రూ, చిత్రపటాలకు పూలమాలవేసి "జ్యోతి ప్రజ్వలన " చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశ అభ్యుదయానికి, సమాజ వికాసానికి గ్రంథాలయాలే మూల స్తంభాలు అని అన్నారు.
గతానికి వర్తమానానికి వారధి గ్రంథాలయాలని, నాటి తాళపత్ర గ్రంథాల నుంచి నేటి వెబ్ సోర్సెస్ వరకు ఎన్నో మార్పుల ద్వారా ప్రజలకు విజ్ఞాన అందిస్తున్నాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయాలకు వెళ్ళటం అలవాటు చేసుకుంటే దాని ప్రభావం వారి మేధస్సు పై తప్పక ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మోక్షం గుండం వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ షేక్ జానీ. సీనియర్ పాఠకుడు టీ వీ రామ నరసయ్య. గ్రంథ పాలకులు జి విజేందర్. సిహెచ్ రవి రుద్రారపు వీరేందర్. ఎం విజయ్. బొడ్డుపల్లి భూలక్ష్మి. బి యాదమ్మ. ఎం నరేష్. గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయండి (ఆర్ ఇ వి ఏ)




తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 14: 17/11/25 సోమవారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే రిటైర్డ్ ఎంప్లాయిస్ కు రావాల్సిన బకాయిల నిమిత్తం నిర్వహించే మహాధర్నాను 2024 నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని( రేవ) జిల్లా అధ్యక్షు కార్యదర్శులు సంకా బద్రినారాయణ, గుగులోత్ కిషన్నాయక్, సోమా గోవర్ధన్ కోరారు. రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. మాకు రావలసిన పదవి విరమణ చెందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు డబ్బులను వెంటనే చెల్లించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని (%వా+ుూూ%) స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ పెన్షనర్స్ అసోసియేషన్- తెలంగాణ సారథ్యంలో నిర్వహించబడుతుంది కాబట్టి పెన్షనర్స్ అందరూ మన హక్కుల సాధన కొరకు ఈ మహాధర్నాలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. మేము పనిచేస్తున్న కాలంలో ప్రతి నెల దాచుకున్నటువంటి డబ్బుల్ని ప్రధానంగా %+ూఖీ, +×ూ%, లీవ్ ఏ న్కాష్మెంట్, గ్రాటివిటీ, కమిటేషన్ తదితర బకాయిల సాధన కొరకు మహాధర్నాల పాల్గొని విజయవంతము చేయవలసిందిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, యోగేశ్వర రావు, విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,మహేందర్, మురలీధర స్వామి,నాగేందర్, రఘుపతి, ప్రవీణ్, బిక్షం తదితర పెన్షనర్స్ పాల్గొన్ననారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

### పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొలి సమయం తొర్రూరు నవంబర్ 14 రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు..ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు ఉప ఎన్నికల్లో విజయం పార్టీ శ్రేణుల సమిష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో పథకబద్ధంగా ప్రచారం నిర్వహించడంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శ్రమ, పార్టీ బలగాల సమన్వయం ప్రశంసనీయమని ముఖ్యమంత్రి అభినందించారు..అలాగే టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మహిళా నేతలను ముందుకు తీసుకువెళ్లడంలో, బూత్ స్థాయి కార్యకర్తలతో సమన్వయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన తీరు సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రశంసించారు..
ఉప ఎన్నికల్లో పగలు%–%రాత్రి తేడా లేకుండా కఠినంగా శ్రమించిన పాలకుర్తి సమ్మక్క – సరక్కలను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుర్తించి అభినందించారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించడంలో వీరి సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు..సమావేశంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతంపై కూడా నేతలతో ముఖ్యమంత్రి చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితం ప్రభుత్వం చేపట్టిన ప్రజాకేంద్రీకృత పాలనపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని ముఖ్యమంత్రి తెలిపారు..

## ఎంఈఓ పై కర్రతో దాడి పోలీసులకు ఫిర్యాదు

తొలి సమయం, ఇల్లందునవంబర్, 14.
ఇల్లందు మండలం సుభాష్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఎంఈవో పై పాఠశాల ఉపాధ్యాయుడు దాడికి పాల్పడ్డాడు. ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయుడు ఉమాశంకర్ పై పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు శంకర్ దాడి చేశారు. ఈ దాడిలో ఎంఈఓ కి గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుడు ప్రవర్తనపై ఎంఈఓ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఎంఈఓ మాట్లాడుతూ, ఉపాధ్యాయుడు రోజువారి అటెండెన్స్ విషయమై, మధ్యాహ్నం పెట్టాల్సిన సంతకాన్ని ఉదయం పెడుతుండటంపై. ప్రశ్నించగా తనపై కర్రతో దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ఉపాధ్యాయ లోకానికి చెడు సాంకేతంగా వెళ్తుంది



ఇలాంటి చర్యలు మరలా జరగకుండా ఉపాధ్యాయులను చెడు ప్రవర్తన కలిగించే అంశాలు కాకుండా చూడాలి అని టిపిటిఎఫ్ ఖండిస్తుంది .టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు భూక్య వెంకట్ రావు, ప్రధాన కార్యదర్శి సర్వేశ్వరరావు, బి .శివ, బి. బాలు, దుర్గాప్రసాద్ మొదలైన టిపిటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
శనివారం 15 నవంబర్ 2025

## బాల, బాలికలను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా నేరము

## (జడ్జి ) దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.




తొలి సమయం, ఇల్లందునవంబర్, 14.ఈరోజు బాలల దినోత్సవం సందర్భం పురస్కరించుకొని ,స్థానిక ఇల్లందు ఎస్సీ హాస్టల్లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులు జడ్జి మాట్లాడుతూ, బాలలను కిరాణా షాప్, హొటల్స్, కర్మాగారంలో పెడితే శిక్షలు మరియు జరిమానాలు ఉంటాయని అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని అన్నారు. ఈ యొక్క హాస్టల్లో క్విజ్ పోటీలు నిర్వహించి చిన్న చిన్న బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కామ్ పెల్లి ఉమామహేశ్వరరావు, పిరమిడ్ వెంకటేశ్వర్లు , ఎ .భరత్ హాస్టల్ వార్డెన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న జరిగే మెగా జాబు మేళాను సద్వినియోగం చేసుకోండి



తొలి సమయం, భద్రాద్రికొత్తగూడెంనవంబర్, 14. 16న కొత్తగూడెంలో శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు ఆదేశాల మేరకు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో నిర్వహించే జాబ్ మేళాలను అధిక సంఖ్యలో నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 16 వ డివిజన్ లో వాల్ పోస్టర్లను అంటించి ఆయన మాట్లాడుతూ 50 కంపెనీలకు పైగా మెగా జాబ్ మెలలో పాల్గొని 3000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. కావున కొత్తగూడెం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత అందరూ పోస్టర్లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని కొత్తగూడెం క్లబ్ లో 16వ తారీకు ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాకు హాజరై మీ భవిష్యత్తు బాటలు వేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్తమ్మ, భయాన ఈశ్వరయ్య, భూక్య మహేష్, రేవన్ కుమార్, కొండలు శకుంతల ,నూరి తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు.

## మల్లిబాబు యాదవ్, సింహాద్రి యాదవ్.




తొలి సమయం, ఖమ్మంనవంబర్, 14.నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం చేసిన వారికి, ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధన్యవాదములు తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక లో భారీ మెజారిటీ తో నవీన్ యాదవ్ గెలవడం పట్ల జిల్లా యాదవులు హర్షం ప్రకటించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవులకు శాసనసభలో ప్రాతినిధ్యం లేకపోవడం వలన ఇప్పటివరకు యాదవుల సమస్యలు చట్ట సభలో ప్రస్తావనకు రాలేదని, ఇప్పుడు నవీన్ యాదవ్ గెలవడం వలన సమస్యలను పరిష్కరించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, నవీన్ యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు, వారి తండ్రిగారైన చిన్న శ్రీశైలం యాదవ్ కు చిరకాలంగా ఉన్న సత్సంబంధాలు నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవులు నవీన్ యాదవ్ గెలుపును ఆకాంక్షించారని, అదేవిధంగా ఖమ్మం జిల్లా నుండి అనేకమంది యాదవ సోదరులు హైదరాబాదు వెళ్లి ప్రచారంలో పాల్గొనడం జరిగిందని, వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీపై ఇంకా నమ్మకం ఎక్కువైందని, కొంతమంది కావాలని ప్రభుత్వ వ్యతిరేకత వచ్చిందని దుష్ప్రచారం చేయడం జరిగిందని, ఈ ఓటర్ల తీర్పుతో ఆ నెగిటివ్ వాదనను తోసిపుచ్చినట్లు అయిందని, ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవులు రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పోటీ చేసిన చోట గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు బమ్మిడి శ్రీనివాస్, కనక బండి విజయలక్ష్మి సత్తి వెంకన్న, పొదిలి భూపతి, రేఖ మురళి మెరిగల తిరుపతిరావు,జోనేబోయిన పాపయ్య, చంద్రకాని లింగయ్య, తుప్పాతి రవి, తెల్లబోయిన వెంకటేశం, తొ డే టి లింగరాజు, తెల్లబోయిన తిరుపతిరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం చెలాయిస్తే మేం ఏంటో చూపిస్తాం :

## హైడ్రాకు హైకోర్టు సీరియస్ వార్నింగ్

: హైడ్రాకు అధికారం ఉంటే అంతకంటే ఉన్నతమైన అధికారం కోర్టుకు ఉందని, మీరు అధికారం చెలాయిస్తే కోర్టు అధికారం ఏమిటో రుచి చూపించాల్సి ఉంటుందని, ఆ పరిస్థితి రానివ్వకూడదంటూ హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను హైకోర్టు హెచ్చరించింది. అధికారంతో మంచి చేసి ప్రజల మన్ననలు పొందాలని, అప్పుడే అందరూ మీ పని తీరును ఆమోదిస్తారని వ్యాఖ్యానించింది. అధికారం ఉందంటూ ఇష్టానుసారం వ్యవహరించకుండా చట్టబద్ధంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపింది. హైడ్రాకు వ్యతిరేకంగా రోజుకు 10కి తక్కువ కాకుండా వందల కొద్దీ పిటిషన్లు దాఖలు అవుతుండటంతో వ్యక్తి హాజరుకు ఆదేశించాల్సి వచ్చిందని తెలిపింది.మళ్లీ ఇలా పిలిపించే అవకాశం ఇవ్వకుండా విధులు నిర్వహించాలని రంగనాథ్‌కు హైకోర్టు సూచించింది. రంగారెడ్డి జిల్లా ఖానామెట్ గ్రామంలోని తమ్మిడికుంట ట్యాంకు పునరుద్ధరణ పనుల్లో భాగంగా ఇతరుల భూముల్లో యథాతథస్థితి కొనసాగించాలన్న ఉత్తర్వులను ఉల్లంఘించడంపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్లపై జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. గత ఆదేశాల మేరకు ఆన్‌లైన్ ద్వారా విచారణకు హాజరైన హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను ఉద్దేశించి న్యాయమూర్తి ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఉల్లంఘిస్తే ఎలా స్పందించాలో తెలుసు : చెరువుల పరిరక్షణ చర్యలు చేపట్టడం మంచిదేనని, అయితే దానికి ఒక పద్ధతంటూ ఉందని, చట్టప్రకారం చర్యలు ఉండాలని న్యాయమూర్తి సూచించారు. సచివాలయంలోని అధికారులు, వారు అధికారం ఇచ్చిన వ్యక్తులు ప్రజాశాంతి, సామాజిక శాంతి అవసరం లేదని భావిస్తున్నారా? లేదంటే వాటిని విస్మరిస్తారా? అంటూ ప్రశ్నించారు. అధికారం చెలాయించడానికి ఉండదని, దయచేసి ఉన్న అధికారంతో ప్రజలకు మంచి చేసి మానవతావాదిగా ఉండాలని సూచించారు. కోర్టు ఉత్తర్వులు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని విచారణలో ఉల్లంఘన జరుగుతోందన్నారు.

# తెల్లోళ్ల పైకి తొలి ఆదివాసీ బాణం



గుమ్మడి లక్ష్మీనారాయణ,
ఆదివాసీ రచయితల వేదిక వ్యవస్థాపకులు

భారతదేశంలోని ఆదివాసీ ప్రజల తొలి పోరాట స్ఫూర్తి ప్రధాత బిర్సాముండా. బ్రిటీష్ పాలనను తొలిసారి వ్యతిరేకించిన స్వయం పాలన నినాదం ఆయన సొంతం. బిర్సాముండా జీవన పోరాట గమనం (1875-1900), కాగా తెలంగాణాలో నైజాం నవాబులను ఎదురించిన కుమ్రంభీం జీవన పోరాట కాలం (1901-1940)లో సమీప సారూప్యత కన్పిస్తుంది. ఇద్దరి పోరాటపంథా పరాయి పాలనను ధిక్కరించే “స్వయం పాలన” నినాదం ఒక్కటే. బిర్సాముండా ఈశాన్య రాష్ట్రాలలో ఆంగ్లేయులపై రణభేరి మ్రోగిస్తే, కుమ్రంభీం తెలంగాణలో నైజాములు, రజాకార్లపై తుడుం మ్రోగించాడు. ఆనాటి ఆదివాసీ పోరాటవీరుల చరిత్రను, విజయ గాధలను స్వతంత్ర భారతదేశం గుర్తించక పోవడం గర్హనీయం.

లివారిపైనే తొలి తిరుగుబాటు:
దేశంలోని ఆదివాసీల్లో పోరాట భావాలను రగిలించిన తొలి వీరుడు బిర్సాముండా. బ్రిటీష్ వాళ్లకు వ్యతిరేకంగా ‘స్వయం పాలన’ నినాదం ఇచ్చాడు. బీహార్ తో పాటు అనేక రాష్ట్రాల్లో ఆదివాసీల రాజ్యాన్ని తేవటానికి సమరశంఖం పూరించాడు. తెల్లోళ్లను తరిమేయటమే జీవిత లక్ష్యంగా బీహార్ గిరిజన ప్రాంతంలోని బిర్సా కొండల్లో (1886-1894లో) విప్లవం నడిపాడు. ముండా తెగకు చెందిన సుగుణ, కార్మిహాలు దంపతులకు 1875 నవంబర్ 15న పుట్టిన ఈ యోధుడు భూమి కోసం, భుక్తి కోసం, ఆదివాసీల అటవీ హక్కుల కోసం చివరి శ్వాస వరకు ఉద్యమించాడు. నాటి బీహార్ లోని ఛోటానాగ్పూర్ సమీప చెల్కడ ప్రాంత పరిధిలోకి వచ్చే బాబా గ్రామానికి చెందిన బిర్సాముండాని ఆయన తండ్రి ఒక సైంటిస్టుగా చూడాలనుకున్నాడు. దీంతో ‘ఉలిహటు’ క్రిస్టియన్ మిషనరీ స్కూల్లో చేర్పించాడు.

ఆ బడిలో జాయిన్ చేర్చుకోవాలంటే క్రైస్తవుడిగా మారాలనేది వారి నియమం. తండ్రి చిన్నప్పటి నుంచీ క్రిస్టియనే కావటంతో బిర్సాముండాకి కూడా మతం మార్చారు. అతని పేరును రికార్డుల్లో బిర్సా డేవిడ్గా నమోదు చేశారు. అప్పట్లో క్రిస్టియన్ మిషనరీలు చేసే మోసాలను ఆ వయసులోనే పసిగట్టిన బిర్సాముండా తిరిగి హిందూ మతాన్ని స్వీకరించాడు. జీవితంలో మొదటి ఆందోళనను క్రిస్టియన్ మిషనరీల ఆగడాలపైనే ప్రకటించాడు. మత మార్పిళ్లకు నిరసనగా గళం వినిపించాడు. ఆ ఉద్యమం కాస్తా బ్రిటిషోద్యమంగా మారింది. బిర్సాముండా ఆదివాసీల ప్రయోజనాల కోసం ప్రయత్నిస్తూనే పేదరికంతో బాధపడుతున్న వర్గాలను ఆదుకోవటానికి శక్తి మేరకు కృషి చేశాడు. ఆరోగ్యం బాగాలేని స్థానికులకు ప్రకృతి వైద్యం అందించాడు. బీహార్, చత్తీస్గఢ్ ప్రజలకు బిర్సాముండా సేవాగుణం సాక్షాత్తూ భగవత్ స్వరూపమే. ఇండియాలో ఇతర మతాలు బలోపేతం కావటాన్ని సహించలేకపోయిన బ్రిటిష్ పాలకులు బిర్సాముండాని ఛోటానాగ్పూర్ ప్రాంతంలో 1895 ఆగస్టు 25న అరెస్ట్ చేసి రెండేళ్లకు పైగా జైల్లో ఉంచారు. దీంతో ఆయన విడుదల కోరుతూ జాతీయోద్యమకారులు పెద్దఎత్తున బ్రిటిషర్లపై ఒత్తిడి తెచ్చారు. ప్రభుత్వం ఎట్టకేలకు 1897 నవంబర్ 30న బిర్సా ముండాని విడుదల చేసింది.



**నూనూగు మీసాల వయసులోనే:**
జైలు నుంచి బయటకు వచ్చాక బిర్సాముండా తన తెగ ప్రజలకు నైతిక విలువలను, హిందూ మతాన్ని ఆచరించాల్సిన అవసరాన్ని వివరించాడు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలని సూచించాడు. స్వయంగా నుదుటన బొట్టు పెట్టుకొని, వీపున జంధ్యం వేసుకొని చూపాడు. ఆ రోజుల్లో తెల్లోళ్లు, వాళ్ల తాబేదార్లు ఆదివాసీల సాగు భూములకు పన్నులు విధించేవారు. వాటిని కట్టకపోతే ఆ భూములను జమీందారీ భూములుగా మార్చేవారు. దీంతో చాలా మంది ప్రజలు అస్సాం లోని తేయాకు తోటల్లో కూలి పనుల కోసం వలసవెళ్లేవారు. దీన్ని గమనించిన బిర్సాముండా.. వన జీవులందరినీ సమావేశపరిచి, బ్రిటిష్వాళ్ల కప్పాలపై తిరుగుబాటు జెండా ఎగరేశాడు. తెల్లోళ్లను తరిమి కొట్టాలని పిలుపునిచ్చాడు. అనుచరులతో కలిసి బాణాలు ధరించి 1899 డిసెంబర్ 24న భారీ ‘ఉల్ గులాన్’ (తిరుగుబాటు ర్యాలి) నిర్వహించాడు. హిందువులతోపాటు ముస్లింలు కూడా ఆయన నాయకత్వానికి మద్దతు తెలిపి వెంట నడిచారు. ఇదంతా నూనూగు మీసాల యువకుడిగా ఉన్నప్పుడే బిర్సాముండా సాధించాడు.
ఈ చర్యలను గమనించిన బ్రిటిష్ ప్రభుత్వం కుట్ర చేసి 1900 సంవత్సరం ఫిబ్రవరి 3న బంధించి రాంచీ జైలుకు తరలించింది. అక్కడ గుట్టుచప్పుడు కాకుండా విష ప్రయోగం చేసి బలితీసుకుంది. దీంతో.. పట్టుమని పాతికేళ్లు కూడా నిండని వయసులోనే దేశాన్ని పరాయి పాలన నుంచి విడిపించటం కోసం పరితపించిన ఒక ఆశాజ్యోతి బందిఖానాలో నాలుగు గోడల మధ్య 1900 జూన్ 9న ఆరిపోయింది. అనంతర కాలంలో బిర్సా స్ఫూర్తితో ముండా, ఒరియాన్, సంతాల్ తెగలు తమ హక్కులను సాధించుకున్నాయి.

ఈశాన్య రాష్ట్రాలకు చెందిన గిరిజనులకు స్వయంపరిపాలన అధికారం రాజ్యాంగం లోని 6వ షెడ్యూల్ ద్వారా లభించింది. తర్వాత సరిగ్గా వందేళ్లకు (2000 నవంబర్ 15న) ఆయన జయంతి నాడు దేశంలో 28వ రాష్ట్రంగా జార□ండ్ ఏర్పడింది. ఆ రాష్ట్ర ప్రభుత్వం బిర్సా ముండా సేవలను తగిన విధంగానే గుర్తు చేసుకుంటోంది. జార□ండ్ రాజధాని రాంచీలో బిర్సాముండా పేరిట ఒక యూనివర్సిటీని, ఇతర ప్రభుత్వ సంస్థలను నెలకొల్పింది. ఆదివాసీ విప్లవ వీరుడు బిర్సాముండా నాటి బీహార్ లోని దొమారీ హిల్స్ లో తన పోరాటాన్ని ప్రారంభించాడు. ఈ కొండల నుంచే అప్పటి బ్రిటిష్ పాలకులపై ఆయన యుద్ధం మొదలెట్టాడు. దీంతో బిర్సాముండా పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఇక్కడి కొండల్లో ఓ స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2021లో బిర్సా ముండా జయంతి ఐన నవంబర్ 15ను “జన్ జాతీయ గౌరవ్ దివస్” గా ప్రకటించి అధికార కార్యక్రమాలు నిర్వహిస్తోంది.
**( నవంబర్ 15: బిర్సా ముండా 150వ జయంతి )**

# ఖమ్మం వందేళ్ళ ముగింపు ఉత్సవం చారిత్రాత్మక ఘట్టం-రమేష్.

తుల సమయం, వనపర్తినవంబర్, 14.ఖమ్మంలో డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టమని, పార్టీ శ్రేణులు కష్టజీవులు భాగస్వాములు కావాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ కోరారు. శు క్రవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిపిఐ కి మాత్రమే పొందేళ్ల పోరాట చరిత్ర ఉందన్నారు. కష్టజీవుల పక్షాన అనేక పోరాటాలు చేసి ఎన్నో చట్టాలను సాధించిందన్నారు. దేశంలో సిపిఐ పాత్రలేని పోరాటం లేదన్నారు. పేదలకు ఎర్రజెండా మాత్రమే అండగా ఉంటుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. సంపన్న దోపిడీ నుంచి అన్ని వర్గాలను సిపిఐ కాపాడుతూ వస్తోందన్నారు. బూర్జువ పార్టీలు అధికారమే లక్ష్యంగా పనిచేస్తాయని సిపిఐ ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా అధికారం ఉన్నా లేకున్నా ప్రజలను సమీకరించి పోరాడుతుందన్నారు. అలాంటి పార్టీ వందేళ్ళ ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో అంగరంగ వైభవంగా జరగబోతున్న అన్నారు. డిసెంబర్ 26న ముగింపు సభ నేపథ్యంలో రాష్ట్రంలో మూడు ప్రచార జాతాలు బయలుదేరాయన్నారు. సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ నాయకత్వంలో రేపు గద్వాల నుంచి బయలుదేరిన జాత రేపు మధ్యాహ్నం పెబ్బేరుల ప్రవేశించి మధ్యాహ్నం రెండు గంటలకు వనపర్తి వస్తుందన్నారు. పార్టీ శ్రేణులు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి విజయవంతం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, నేతలు పృథ్వి నాదం, జయమ్మ శిరీష వంశీ అంజి తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్మీదేవిపల్లిలో నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు



## జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి

తొలిసమయం, లక్ష్మిదేవిపల్లి, నవంబర్ 14 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపుతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న నమ్మకం స్పష్టంగా కనపడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు లక్ష్మిదేవిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తూము చౌదరి మాట్లాడుతు కేటీఆర్ జిమ్మిక్కులు, విచ్చలవిడిగా విడిగా పంచిన డబ్బులు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత సెంటిమెంట్ డైలాగులు, బిఆర్ఎస్ సోషల్ మీడియా చేసిన విష ప్రచారం ఏవి కూడ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును ఆపలేదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ గెలుపు ముఖ్యమన్న విషయాన్ని అర్థం చేసుకున్నారన్నారు. రౌండ్ రౌండ్‌కూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పెరిగిన ఆధిక్యమే ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ఉన్న నమ్మకాన్ని చూపించిందన్నారు. జూబ్లీహిల్స్ గెలుపే నాంది గా రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పాక్స్ అధ్యక్షులు మండే హనుమంతరావు, పాక్స్ ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్, పూణె%శీ%.శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ గౌస్ భాయ్, మాజీ సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు, లాలు, తాటి తిరుమలేష్, రావు మధు, కొంపెల్లి వీరయ్య, ఉబ్బని రాజు, వజ్జ చందు, అంతడపుల కృష్ణ, ఐకి సత్యనారాయణ, కుంజ సూరిబాబు, ఎండీ అయబ్ భాయ్, కాంపెల్లి నరేష్, వంశీ, బ్యాండ్ రమణ, సుందర్ లాల్ కోరి, మాజీ ఉపసర్పంచ్ మహేష్, శివ, మాతిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
శుక్రవారం 14 నవంబర్ 2025

## జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు బిఆర్ఎస్ అహంకారానికి చెంప దెబ్బ : జేబి శౌరి

### జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జూబ్లీహిల్స్ గెలుపు సంబరాలు





తొలిసమయం, కొత్తగూడెం, నవంబర్ 14 జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు చాలా చక్కని తీర్పు ఇచ్చారని ఈ గెలుపు బిఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ సభ్యులు టిపిసిసి సంవిధాన్ బచావో కమిటీ మెంబర్ జేబి శౌరి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సంచలన గెలుపును పురస్కరించుకొని కొత్తగూడెం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి గౌస్ మోహినిద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టపాసులు కాల్చి కేక్ కట్ విజయోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా జేబి శౌరి మాట్లాడుతు ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్ ను నమ్ముకుంటే ఏం జరుగుతుందో జూబ్లీహిల్స్ ప్రజలు నిరూపించారని ఇది బిఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు అని విమర్శించారు. ఎలాగైనా గెలవాలన్న ఆలోచనతో సిగ్గు ఎగ్గు వదిలేసి నవీన్ యాదవ్ ను ఆయన కుటుంబాన్ని రౌడీలు గుండాలు అంటూ విమర్శించారని కానీ ప్రజలు ఎవరు రౌడీలో ఎవరు గుండాలో తేల్చేసారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజకీయ విలువలు దిగజార్చారని, గెలుపు కోసం పచ్చి అబద్దాలు చెపుతు, తప్పుడు విమర్శలు చేసారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రజా ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంటే వాటిని జీర్ణించుకోలేక ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ ను గెలిపించిన జూబ్లీహిల్స్ ఓటర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ చైర్మన్ ఏలూరు కోటేశ్వరరావు, కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఎండి గౌస్ మోహినిద్దీన్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్, 29వ వార్డు మాజీ కౌన్సిలర్ తంగేళ్ల లక్ష్మణ్, ఓబీసీ సెల్ జిల్లా రంజిత్ నాయుడు, యువజన కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్ అలీ, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు గాండ్ల సురేష్, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పరపు నరసింహారావు, జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే నిస్సార్, నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎస్.కె నయీమ్, తదితరులు పాల్గొన్నారు.

## చలికాలంలో పిల్లలపై పంజా విసురుతున్న న్యూమోనియా - ఈ జాగ్రత్తలు మేలు



తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా చలితీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఉదయం రాత్రి వేళల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం వల్ల ప్రజలు చలికి అల్లాడిపోతున్నారు. సాయంత్రం వేళల్లో ఇంటి నుంచి బయట అడుగుపెట్టలేని పరిస్థితి నెలకొంది. గత వారం రోజులుగా ఉదయం ఎండతీవ్రత ఎక్కువగా ఉంటుండగా, రాత్రి సమయంలో చలి కారణంగా వాతావరణంలో పలు మార్పులొస్తున్నాయి. ఈ చలికాలంలో చాలామందికి జులుబు, దగ్గు, జ్వరం లాంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతుంటాయి. పిల్లలు, వృద్ధులు న్యూమోనియా లాంటి వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకుందాం.చిన్నపిల్లలపై పంజావిసురుతున్న వ్యాధులు : రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చలితీవ్రత అధికంగా ఉంటోంది. దీనికారణంగా పిల్లలు, పెద్దల్లో శ్వాసకోశ వ్యాధుల సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రెస్పిరేటరీ సెన్సిటియల్ వైరస్(ఆర్ఎస్వీ), ఇన్ఫ్లూయింజా వైరస్‌లు పంజా విసురుతున్నాయి. చాలామంది చిన్నారుల్లో ఇవి న్యూమోనియా వ్యాధికి కారణమవుతున్నాయి. ఇప్పటికే నిలోఫర్ ఆస్పత్రిలో 140 మంది చేరారు. 34 మందికి సమస్య తీవ్రంగా ఉండటంతో ఐసీయూలో ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. నాలుగు రోజుల్లో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు.ఆ వైరస్‌ల బారిన పడుతున్న పిల్లలు, వృద్ధులు : ముఖ్యంగా ఆర్ఎస్వీ, ఇన్ఫ్లూయింజా వైరస్‌లు దాడి చేస్తున్నాయి. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు సులువుగా ఈ వైరస్ బారిన పడుతుంటారు. మరికొందరిలో బ్యాక్టీరియాతో న్యూమోనియా వ్యాపిస్తుంది. వైరల్ న్యూమోనియా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది.పరీక్షల కోసం గాంధీ ఆస్పత్రికి : పిల్లలకు ఏ తరహా న్యూమోనియా ఉందో తెలుసుకునేందుకు పరీక్షల కోసం గాంధీ ఆస్పత్రికి పంపుతున్నారు. సొంతంగా అక్కడికి వెళ్లడం, గంటల తరబడి పరీక్షల కోసం నిరీక్షించడం ఇబ్బందిగా మారింది. నిలోఫర్‌లో అందుబాటులోకి తెస్తే తల్లిదండ్రులకు భారం తప్పుతుందని పలువురు చెబుతున్నారు.

లక్షణాలు ఇవీ :
కోరింత దగ్గు, కఫం
చలితో 102 పైనే డిగ్రీల జ్వరం
ఛాతీలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు
ఆయాసం, తీవ్ర నీరసంగా ఉండటం
పిల్లలు పాలు తాగకపోవడం
కొంతమందిలో వికారం, వాంతులు

ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి : పిల్లల్లో మూడు రోజులు దాటి జ్వరం, తీవ్రమైన దగ్గు, శ్వాస తీసుకునేటప్పుడు పక్కలు ఎగరేయడం, ఆయాసం పడుతుంటే వెంటనే డాక్టరును సంప్రదించాలి. కొన్నిసార్లు పిల్లల్లో పెదవులు, చేతులు నీలం రంగులోకి మారిపోతాయి. అలాంటి వెంటనే చికిత్స అందించాలి.
శీతాకాలంలో చల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలి
కాస్త వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలి
శరీరం వెచ్చగా ఉండేలా దుస్తులు ధరించాలి
శరీరానికి వేడినిచ్చే ఆకుకూరలు, సజ్జలు, జొన్నలు వాటిని ఆహారంగా తీసుకోవడం ఉత్తమం
గోరువెచ్చని నీళ్లు తీసుకోవాలి
ఐస్‌క్రీంలు, ఫ్రిజ్‌లో పెట్టిన నీళ్లు, ఫ్రూట్ జ్యూస్‌లు ఎక్కువగా తీసుకోకపోవడమే మంచిది
రాత్రి పూట బయటకు వెళ్లకపోవడంమే ఉత్తమం
అత్యవసరమైతే చలి నుంచి రక్షణనిచ్చే ఉన్ని దుస్తులను ధరించాలి
చెవులకు గాలిని తగలనీయొద్దు






TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101